GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : సోమవారం-జనవరి 15-2024 పేజీలు : 4

దేశ ప్రజలను ఏకం చేయడానికే...

భారత్ జోడో న్యాయ్ యాత్ర

- మణిపూర్‌ను భారత్‌లో అంతర్భాగంగా బీజేపీ భావించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

టీ మీడియా, జనవరి 14.ఖోంగ్జోమ్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర ప్రారంభమయ్యింది. మణిపూర్ లోని ఖోంగ్జోమ్ గ్రామం నుంచి యాత్ర ప్రారంభమయ్యింది. రాహుల్ ఢిల్లీ నుంచి బయల్దేరిన ప్రత్యేక విమానం పొగమంచు కారణంగా కాస్తా ఆలస్యమైంది. దీంతో ఆలస్యంతో పాదయాత్ర ప్రారంభమైంది. ప్రత్యేక విమానంలో రాహుల్‌గాంధీ మణిపూర్ రాజధాని ఇంఫాల్ చేరుకున్నారు. ఇంఫాల్ ఎయిర్‌పోర్ట్‌లో రాహుల్‌కు ఘనస్వాగతం లభించింది. రాహుల్‌తోపాటు ఏఐసీసీ నేతలు, వివిధ రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మణిపూర్ ప్రజల్లో ధైర్యం నింపడంలో ప్రధాని మోదీ విఫలమయ్యారని విమర్శించారు. మణిపూర్ పూర్తిగా ధ్వంసమయ్యిందన్న రాహుల్‌గాంధీ..ఇప్పటివరకు మోదీ మణిపూర్‌లో ఎందుకు పర్యటించలేదంటూ ప్రశ్నించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ మణిపూర్‌ను భారత్‌లో అంతర్భాగంగా భావించడం లేదన్నారు.దేశ ప్రజలను ఏకం చేయడానికే భారత్ జోడో న్యాయ్ యాత్రను చేపట్టినట్లు రాహుల్ వివరించారు. భారత్ న్యాయ్ యాత్ర ఎందుకని కొందరు ప్రశ్నిస్తున్నారని , అన్యాయ్ కాలంలో ఉన్నామని ,అందుకే న్యాయ్ యాత్రను చేపట్టినట్టు తెలిపారు రాహుల్‌గాంధీకాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఇది ఎన్నికల యాత్ర కాదు..ఇది సైద్ధాంతిక యాత్ర అంటూ పేర్కొన్నారు. ఓట్ల కోసమే మోదీ మణిపూర్‌లో పర్యటిస్తారన్నారు. దేశ యువత చాలా కష్టాల్లో ఉందన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఓట్ల కోసమే మోదీ రాముడి జపం చేస్తున్నారని విమర్శించారు.. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఏపీ నుంచి పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, పళ్లంరాజు, షర్మిల మణిపూర్‌లో రాహుల్ భారత్ జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొన్నారు. మణిపూర్ లోని తౌబల్ జిల్లా ఖోంగ్జోమ్ గ్రామం నుంచి న్యాయ్ యాత్ర ప్రారంభమవుతోంది. వార్ మెమోరియల్ దగ్గర ఘననివాళి అర్పించారు రాహుల్‌గాంధీ.. మణిపూర్ కాంగ్రెస్ నేతలు రాహుల్‌ను సన్మానించారు.

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

టి మీడియా, జనవరి 14, హైద్రాబాద్ : తెలంగాణ ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్?రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపే కొత్త కాంతులు ఇంటింటా వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పుకు నాంది పలకాలని, రాష్ట్రమంతటా సంక్షేమంతో పాటు అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని అన్నారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలు.. అందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు. తెలంగాణలో మొదలైన ప్రజా పాలనలో స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలు సంతోషంగా పండుగ సంబురాలు జరుపుకోవాలని తెలిపారు. సకల జన హితానికి, ప్రగతి పథానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం రేవంత్?రెడ్డి హామీ ఇచ్చారు.

మంత్రి పొంగులేటి సంక్రాంతి శుభాకాంక్షలు

టీ మీడియా, జనవరి 14, ఖమ్మం :తెలుగింట పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాన్ని అంతా సంబురంగా జరుపుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు. ఆరుగాలం శ్రమించే రైతన్నల పంటలు ఇంటికొచ్చే సందర్భంలో వచ్చే ఈ పండుగ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కర్షకులందరికీ లబ్ధి చేకూరుస్తామని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కౌలు రైతులు సహా కూలీలు, అన్నిరకాల కార్మిక, శ్రామికులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. వాకిళ్లలో ఆడపడుచులు తీర్చిదిద్దిన తీరొక్క రంగవల్లులు, పేర్చిన గొబ్బెమ్మలు, కలసిమెలిసి చేసుకునే పిండివంటలు, దూడూ బసవన్నల ఆటలు.. అత్తారింటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో అంతా సందడి నెలకొనే ఈ సంప్రదాయం ఎంతో మధురానుభూతిని మిగులుస్తుందని పొంగులేటి తెలిపారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న సీఎం జగన్ దంపతులు

టీ మీడియా, జనవరి 14,అమరావతి :ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతితో కలిసి సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. జగన్ దంపతులు సాంప్రదాయ దుస్తుల్లో భోగి మంటలు వేయడంతో పాటు పండగ సంబరాలు మొదలు పెట్టారు. అనంతరం గంగిరెద్దులకు సారెను సమర్పించారు. గోపూజ కార్యక్రమంలో జగన్ దంపతులు పాల్గొన్నారు. ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారుల ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఈ సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఇదిలాఉంటే అంతకు ముందు సీఎం జగన్ ఎక్స్ (ట్విటర్) వేదికగా రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మార్చి 15లోగా

మిలిటరీ సిబ్బందిని

వెనక్కి తీసుకోవాలి..

భారత్‌ను కోరిన మాల్దీవుల ప్రెసిడెంట్

టీ మీడియా, జనవరి 14,ఢిల్లీ :భారత్ మాల్దీవుల మధ్య ఉద్రిక్తత పెరుగుతుందనే భయంతో మార్చి 15లోగా తమ సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని మాల్దీవుల ప్రభుత్వం భారత్‌ను కోరింది. ఐదు రోజుల చైనా పర్యటన అనంతరం దూకుడు వైఖరి ప్రదర్శిస్తున్నారు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు.. ఇదే తమ ప్రభుత్వ విధానమని ముయిజు స్పష్టం చేశారు. భారత్ తన 88 మంది సైనికులను రెండు నెలల్లో వెనక్కి తీసుకోవలసి ఉంటుందన్నారు.చైనా నుంచి తిరిగొచ్చిన తర్వాత మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజు కఠిన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ఒక రోజు ముందు పేరు పెట్టకుండా వ్యాఖ్యానించిన ముయిజు, మార్చి 15 లోగా మాల్దీవులలో మోహరించిన సైనిక సిబ్బందిని ఉపసంహరించుకోవాలని భారతదేశాన్ని కోరింది. రెండు నెలల క్రితం అధ్యక్షుడైన తర్వాత, మాల్దీవుల్లో మోహరించిన ఇతర దేశాల సైనికులను తొలగిస్తున్నట్లు ముయిజు ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో ఇండియా ఔట్ అంటూ నినాదాలు కూడా చేశారు. మాల్దీవులను బెదిరించే హక్కు ఏ దేశానికీ లేదని ఆయన భారత్ పేరు చెప్పకుండా అన్నారు.ప్రస్తుతం మాల్దీవుల్లో ఉన్న 88 మంది భారతీయ సైనికులు, ఇప్పుడు వారిని రెండు నెలల్లో ఉపసంహరించుకోవాల్సి ఉంటుంది. మార్చి 15 లోగా తమ సైనిక సిబ్బందిని ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడు ముయిజ్జు అధికారికంగా భారతదేశాన్ని కోరినట్లు మాల్దీవుల ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ముయిజు కార్యాలయంలో కార్యదర్శి అబ్దుల్లా నజీమ్ ఇబ్రహీం, 'భారత సైనిక సిబ్బంది మాల్దీవులలో ఉండలేరు. ఇది అధ్యక్షుడు డాక్టర్ మొహమ్మద్ ముయిజు ప్రభుత్వం విధానం. ప్రభుత్వ తాజా సమాచారంప్రకారం మాల్దీవుల్లో 88 మంది భారత సైనిక సిబ్బంది ఉన్నారు.మరోవైపు మాల్దీవులు, భారతదేశం దళాల ఉపసంహరణ గురించి చర్చించడానికి ఒక ఉన్నత స్థాయి కోర్ గ్రూపును ఏర్పాటు చేశాయి, భారత హైకమిషనర్ సమక్షంలో జరిగిన మొదటి సమావేశం ఆదివారం ఉదయం మాలేలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో భారత హైకమిషనర్ మును మహవార్ కూడా పాల్గొన్నారు. ప్రెసిడెంట్ ముయిజు కార్యాలయంలోని కార్యదర్శి అబ్దుల్లా నజీమ్ ఇబ్రహీం కూడా సమావేశాన్ని ధృవీకరించారు. మార్చి 15లోగా బలగాలను ఉపసంహరించుకోవాలన్నదే ఈ సమావేశ ఎజెండా అని తెలిపారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వం ఇంకా ధృవీకరించలేదు. మొత్తం సంఘటనపై ఎటువంటి వ్యాఖ్య చేయలేదు.చైనా అనుకూల నేతగా ఉన్న ముయిజూ, గత ఏడాది నవంబర్ 17న మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ వెంటనే తన సైనిక సిబ్బందిని ఉపసంహరించుకోవాలని అధికారికంగా భారతదేశాన్ని అభ్యర్థించారు. ముయిజు ప్రకారం, సైనికులను వెనక్కి పంపే విషయంలో మాల్దీవుల ప్రజలు అతనికి అండగా నిలిచారు. మాల్దీవుల దేశీయ వ్యవహారాలపై ఎలాంటి బయటి దేశాలు ప్రభావం చూపడాన్ని తాను అనుమతించబోనని ముయిజు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కుదిరిన 100కు పైగా ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షించడం గురించి కూడా ఆయన మాట్లాడారు. చైనాతో ముయిజుకు ఉన్న సాన్నిహిత్యం, భారత్ పట్ల కఠిన వైఖరి కారణంగా ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల ఆయన ప్రభుత్వంలోని ముగ్గురు మంత్రులు ప్రధాని మోదీపై కించపరిచే వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన తర్వాత సోషల్ మీడియాలో దుమారం రేగింది. టూరిజం ఆధారిత ఆర్థిక వ్యవస్థ కలిగిన మాల్దీవులను బహిష్కరించేందుకు భారతీయ నెటిజన్లు కలిసి రావడం కనిపించింది. మాల్దీవులకు వెళ్లడం కంటే భారత్‌లోని లక్షద్వీప్‌కు వెళ్లడమే మంచిదని పలువురు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించిన తర్వాత, దాని చిత్రాలు, వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కొత్త వివాదం రాజుకుంది.

పండుగ వేళ ఆర్మీ అధికారి ప్రాణం తీసిన

చైనీస్ మాంజా

టీ మీడియా, జనవరి 14,హైదరాబాద్ :దేశవ్యాప్తంగా సంక్రాంతి సందడి నెలకొంది. అంతా రంగురంగుల పతంగులు ఎగురవేస్తూ సందడి చేస్తున్నారు. ఈ క్రమంలో పతంగి మాంజా మరో నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఓ ఆర్మీ అధికారి మెడకు చైనీస్ మాంజా తగిలి గొంతు కోసుకుపోయింది.. దీంతో చికిత్స పొందుతూ ఆ అధికారి ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర సంఘటన హైదరాబాద్ నగరంలోని లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. లంగర్ హౌస్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్ రావు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం పెద్ద వాల్తేరు గ్రామానికి చెందిన కాగితాల కోటేశ్వరరావు (30) ఆర్మీ అధికారి (నాయక్) గా లంగర్ హౌస్‌లోని మిలటరీ ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. కోటేశ్వరరావు లంగర్ హౌస్ లోని బాపునగర్‌లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో కోటేశ్వరరావు శనివారం రాత్రి విధులు ముగించుకొని బైక్ పై వెళుతుండగా.. లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ పై అకస్మాత్తుగా ఆయన మెడకు మాంజా దారం తగిలింది. దీంతో మెడ కోసుకుపోయి కోటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం స్పృహతప్పి పడిపోయిన కోటేశ్వరరావును స్థానిక మిలటరీ ఆసుపత్రికి తరలించారు.. అక్కడ కోటేశ్వరరావు చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.అయితే, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా.. కోటేశ్వరరావు మృతదేహాన్ని ఆర్మీ ఉన్నతాధికారులు సందర్శించి నివాళులర్పించారు. విశాఖపట్నంలో కోటేశ్వరరావు అంత్యక్రియలు నిర్వహించారు. ఆదివారం మృతుడి భార్య ప్రత్యుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరొకరు బిల్డింగ్ పైనుంచి పడి.. హైదరాబాద్ అల్వాల్‌లో సైతం విషాదం చోటుచేసుకుంది. గాలిపటం ఎగరేస్తూ భవనం పైనుంచి పడి యువకుడు మృతి చెందాడు. మృతుడు పేట్‌బషీరాబాద్ ఏఎస్సై కుమారుడు ఆకాష్ గా గుర్తించారు.

ప్రధాని మోదీ సంక్రాంతి సెలబ్రేషన్స్

-పంచెకట్టు.. కట్టెల పొయ్యిపై పాయసం

టీ మీడియా, జనవరి 14,ఢిల్లీ:ప్రధాని నరేంద్ర మోదీ సంక్రాంతి సంబురాల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన వేడుకలకు ప్రధాని హాజరు అయ్యారు. సంప్రదాయ దుస్తులను ఆయన ధరించారు. తెల్ల లుంగి, నల్ల కోటును ధరించిన మోదీ దేశ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా కట్టెల పొయ్యిపై పాయసం వండారు. గోమాతకు సారె సమర్పించి పూజ చేశారు.ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' యొక్క భావోద్వేగాన్నిపొంగల్ పండుగ వర్ణిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. తన సొంత బంధువులతో కలిసి పొంగల్‌ను జరుపుకుంటున్నట్లు తాను భావిస్తున్నట్లు అన్నారు.. అందరి జీవితాల్లో ఆనందం, శ్రేయస్సు, సంతృప్తి ప్రవహించాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు.ప్రధాని మోదీ మకర సంక్రాంతి, బిహు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దేశం నిన్న లోహ్రీ పండుగను జరుపుకుంది. కొంతమంది ఈ రోజు మకర సంక్రాంతిని జరుపుకుంటున్నారు. ఇంకొందరు రేపు జరుపుకుంటారు, మాఘ బిహు కూడా వస్తోంది, ఈ పండుగల సందర్భంగా దేశప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ.అనంతరం మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రధాని మోదీ తిలకించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

రేవంత్ సర్కార్‌ను కూల్చేందుకు కుట్ర

బండి సంజయ్ సంచలన

టీ మీడియా, జనవరి 14,హైదరాబాద్ :తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారంటూ భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఎప్పుడైనా రేవంత్ రెడ్డి సర్కార్ కూలే ప్రమాదం వుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు కేసీఆర్ కోవర్టులు వ్యవహరిస్తున్నారని, వాళ్లతోనే కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చే కుట్రలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు కేసీఆర్ భారీ ఎత్తున నిధులు ఇచ్చి కోవర్టులుగా మార్చుకున్నాడని బండి సంజయ్ ఆరోపించారు. బండి సంజయ్ కరీంనగర్ లో ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చే కుట్రను.. ఆపార్టీ నేతలకు తెలీకపోయినా తాము పసిగట్టామంటున్నారు ఎంపీ బండి సంజయ్. బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేననే ఊక దంపుడు ప్రచారాన్ని ఆపి, ముందు కేసీఆర్ కుట్రల నుంచి మీ ప్రభుత్వాన్ని కాపాడుకోండి.. అంటూ సూచించారు బండి సంజయ్ కుమార్. అలాగే అయోధ్య రాముడి ప్రాణప్రతిష్టను బీజేపీ రాజకీయం చేస్తోందన్న ఆరోపణల్ని ఖండించారు ఎంపీ బండి సంజయ్. యాదాద్రి పునర్నిర్మాణానికి అయోధ్య రామాలయ నిర్మాణానికి చాలా తేడా ఉందన్నారు. కేసీఆర్ చేసినట్టు మోదీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షోభం ఏర్పడవచ్చంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని గద్దె దింపేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారంటూ సంజయ్ చేసిన కామెంట్స్ సరికొత్త చర్చకు దారి తీస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనేందుకు కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని, ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాజీ సీఎంకు టచ్‌లో ఉన్నారంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. పార్లమెంటు ఎన్నికల తరువాత రాష్ట్రంలో ఏదైనా జరగవచ్చన్న బండి సంజయ్, కేసీఆర్‌కు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని ఆరోపించారు.కుట్రలకు కేరాఫ్‌గా కేసీఆర్ నిలిచారని, రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పోరాటం తర్వాత చేసుకుందామని ముందు బీఆర్ఎస్‌ను బొందపెట్టేందుకు కలిసి రావాలని సంజయ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ కదలికలపై ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. తెలంగాణలో అన్నింటా అభివృద్ధి చెందాలంటే బీజేపీకి ఎక్కువ సంఖ్యలో ఎంపీలు గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలన్నా బీజేపీ ఎంపీలను గెలిపించాలని కోరారు.యాదాద్రిని వ్యాపార కేంద్రంగా మార్చింది కేసీఆరేనని, ఆలయంలో ఆయన బొమ్మ చెక్కించుకున్నాడని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీ అయోధ్యలో తన బొమ్మ చెక్కించుకోవడం కానీ ఆ ప్రాంతంలో భూములు కొనడం కానీ చేయలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ధార్మిక కేంద్రాన్ని వివాదస్పదం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అయోధ్య శ్రీరామని ప్రాణ ప్రతిష్టకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ భద్రాద్రి రామయ్య కళ్యాణానికి తలంబ్రాలు తీసుకుపోలేదని, వేములవాడ అభివృద్ధికి వందల కోట్లు కేటాయిస్తామన్నాడు, కానీ ఆచరణలో పెట్టలేదని దుయ్యబట్టారు.రాజన్న ఆలయానికి చెందిన నిధులను ఇతర ప్రాంతాలకు మళ్ళించాలని చూశారని బండి సంజచ్ ఆరోపించారు. తెలంగాణ పదాన్ని వదిలేసుకున్న తరువాత బీఆర్ఎస్ పార్టీ ప్రాంతీయ పార్టీనా.. జాతీయ పార్టీనా అన్నదే అంతు చిక్కకుండా పోయిందన్నారు. గల్లీలో ఎవరున్నా, ఢిల్లీలో మోదీ సర్కార్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఊసే ఉండదని ఆ పార్టీ తరుపున పోటీ చేసేందుకు అభ్యర్థులు ముందుకు రావడం లేదని వ్యాఖ్యానించారు.అయితే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ బీజేపీ ఎంపీ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు.. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అయితే దీనికి మంత్రి పొన్నం ప్రభాకర్.. అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు అందజేత

టీ మీడియా, జనవరి 14,ఖమ్మం రూరల్: పొంగులేటి స్వరాజ్యం, రాఘవ రెడ్డి (పీ ఎస్ ఆర్) చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలువురు యువ క్రీడాకారులకు మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని పాలేరు నియోజక వర్గ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉభయ జిల్లాల సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేయబోతున్నారని తెలిపారు. యువత దేశానికి వెన్నుముక అని, అందుకే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ కిట్లను పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు.

మల్లేశ్ కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

టీ మీడియా, జనవరి 14,నాగర్ కర్నూల్: బీఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు ఆదివారం పరామర్శించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ మల్లేశ్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశ్ చిత్రపటానికి పూలమాల వేసి కేటీఆర్ నివాళులర్పించారు. మల్లేశ్ కుటుంబానికి కేటీఆర్ మనోధైర్యం కల్పించారు. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

భోగి వేడుకలలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

టీ మీడియా, జనవరి 14,సూర్యాపేట: తెలుగు ప్రజలతోపాటు మన చుట్టూ ఉన్న తమిళ, కన్నడ ప్రజలు, రైతులు జరుపుకునే పండుగ సంక్రాంతి అని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో భోగి సంబురాల్లో పాల్గొన్న ఆయన సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.ప్రజలతో కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ సందడి చేశారు. చిన్నారులకు గాలిపటాలు బహూకరించారు. అనంతరం మాట్లాడుతూ.. చేతికి వచ్చిన పంటలను ఆహార ధాన్యాలుగా మార్చుకునే గొప్ప పండుగ సంక్రాంతి అన్నారు. చెడు ఆలోచనలు, పీడలు అన్ని భోగిమంటల్లో కలిసిపోవాలని చెప్పారు. మళ్లీ పంటలు వేసే ప్రయత్నంలో ఉన్న రైతన్నలకు అన్నీ శుభాలే జరగాలని ఆకాంక్షించారు. పంటలు బాగా పండాలని, ప్రభుత్వ సహకారం ప్రజలకు సరైన రీతిలో అందాలని కోరుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గంతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ శుద్ధి

- కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

- డీకే అరుణ

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : దేశంలోని దేవాలయల పరిసరాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు శ్రమదానంలో పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆదివారం పద్మావతి కాలనీలోని మర్లు పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా చేస్తాం

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలంలోని రంగనాథ స్వామి ఆలయాన్ని పర్యాట కేంద్రంగా అభివృద్ధి చేస్తాము.శ్రీరంగాపురంలోని రంగనాథ స్వామి అతి ప్రాచీనమైనటువంటి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా దేశ విదేశాల నుంచి భక్తులు వచ్చే విధంగా దీన్ని తీర్చిదిద్దేటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎమ్మెల్యే రంగసముద్రం ప్రధానకాలువను పరిశీలించారు. వీటితోపాటు జూరాల కాలువలకు మరమ్మత్తులను చేయాల్సిన అవసరం ఉందని తప్పకుండా చేయించి ప్రతి ఆయకట్టుకు చివరి రైతు వరకు నీళ్లు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు.

యథేచ్ఛగా పందాలు, జూదం

- **టెంట్‌లు సహా భారీగా ఏర్పాట్లు**
- **జరగడానికి వీల్లేదు : హైకోర్టు**

టీ మీడియా, జనవరి 14,యంత్రాంగం : సంక్రాంతి నేపథ్యంలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలకు బరులు సిద్ధమయ్యాయి. నిర్వాహకులు భారీ ఏర్పాట్లలో నిమగమయ్యారు. పెద్ద బరుల వద్ద రాత్రీ పగలు నిరంతరాయంగా పందాలు సాగించేందుకు ఫ్లడ్‌లైట్లు సైతం ఏర్పాటు చేస్తున్నారు. బరుల ఏర్పాటులో కొందరు అధికార పార్టీ నాయకులు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. కొన్నిచోట్ల టిడిపి నాయకుల పాత్ర కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్నిచోట్ల పోలీసుల సమక్షంలోనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోడి పందాలు, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏటా అధికారులు హెచ్చరిస్తుండడం, అయినా అవి ఆగకపోవడం, వందల కోట్ల రూపాయలు చేతులు మారుతుండడం ఏటా షరా మామూలైంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కోడి పందాలు ప్రారంభమయ్యాయి. పెద్ద బరులకు రూ.లక్ష, ఓ మోస్తరు బరికి రూ.70 వేలు, మిగిలిన వాటికి బరుల ప్రాతిపదికన ధరలు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లు చెబుతున్నారు. బరులు, పందెం శిబిరాల వద్ద మూడు రోజులపాటు గుండాట, పేకాట, మద్యం, బెల్టు షాపులు, సారా విక్రయాలు, మాంసాహారం ఏర్పాటుకు ఇప్పటికే వేలం పాటలు జరిగినట్లు సమాచారం. ఎన్నికల నేపథ్యంలో కొద్దిరోజుల్లో పోలీసు అధికారులంతా బదిలీలు కానున్నారు. మామూళ్ల కోసం కొందరు పోలీసు అధికారులే కబుర్లు పంపించి కోడి పందేలు నిర్వహించుకోండంటూ చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం వెలువోలు వద్ద కృష్ణా నది కరకట్ట దిగువన శనివారం కోడి పందెలు నిర్వహించారు. మచిలీపట్నం మండలం పెదపట్నంలో 15 రోజులుగా పేకాట శిబిరం సాగుతోంది. ఏలూరు జిల్లాలోని కైకలూరు, కలిదిండి, మండవల్లి, భీమవరం తదితర ప్రాంతాల నుంచి జూదరులు శిబిరానికి వస్తున్నారు. రోజుకు రూ.25 లక్షలకుపైగా చేతులు మారుతున్నాయి. ఓ పోలీసు అధికారికి రోజుకు రూ.50 వేలు మామూళ్లు ఇచ్చి ఈ శిబిరాన్ని కొనసాగిస్తున్నారని చర్చ జరుగుతోంది. మేకవానిపాలెం, గోపువానిపాలెం గ్రామాల్లో కోడి పందాలకు బరులు సిద్ధం చేస్తున్నారు. గూడూరులో పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోని స్మశాన వాటికలో పిచ్చిమొక్కలు తొలగించి బరిని సిద్ధం చేశారు. కంకిపాడు ఫ్లైఓవర్ వద్ద, ఈడుపుగల్లు, గొడవర్రు గ్రామాల్లో, పెనమలూరు మండలం యనమలకుదురు లాకు సెంటర్, చల్లపల్లి న్యూ బైపాస్ రోడ్డు వద్ద బరులు సిద్ధం చేస్తున్నారు. గుడివాడలో ఎడ్ల బలప్రదర్శన సాగుతున్న ప్రాంతంలో కోడి పందెలకు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరం, సీసలి, ఆకివీడు మండలం కుప్పనపూడి, పాలకొల్లు మండలం పూలపల్లి, యలమంచిలి మండలం కలగంపూడి, తాడేపల్లిగూడెం, తణుకు తదితర ప్రాంతాల్లో బరులు సిద్ధమవుతున్నాయి. ఏలూరు జిల్లాలో ఉంగుటూరు, నారాయణపురం, బాదంపూడి, భీమడోలు మండలంలో గుండుగొలను, ఆగడాలలంక, పెదవేగి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల్లో పందాల నిర్వహణకు సమాయత్తమ య్యారు. ప్రతి మండలంలోనూ పది వరకూ బరులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు జిల్లాల్లో 400కు పైగా బరుల్లో కోడిపందేలు సాగనున్నాయని సమాచారం. భీమవరంతోపాటు ఏలూరు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు వంటి పట్టణాల్లో హోటల్ రూములు నిండిపోయాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో గత ఏడాది దాదాపు రూ.250 కోట్లు చేతులు మారినట్లు సమాచారం. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన, అమలాపురం, అంబాజీపేట, అయినవిల్లి, రాజోలు, మలికిపురం, పి.గన్నవరం, మామిడికుదురు, కొత్తపేట, ఉప్పలగుప్తం, కపిలేశ్వరపురం, కాకినాడ జిల్లా పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, గోకవరం, పెద్దాపురం, సామర్లకోట, తొండంగి, తూర్పు గోదావరి జిల్లా సీతానగరం, రాజానగరం తదితర మండలాల్లో కోడి పందేలు, జూదాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. గతేడాది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు రూ.400 కోట్లకుపైగా చేతులు మారగా, ఈసారి రూ.500 కోట్లపైనే చేతులు మారే అవకాశం ఉందని అంచనా. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో కోడి పందాలకు గుంటూరు, కృష్ణ, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతోపాటు తెలంగాణ నుంచి భారీగా జూదరులు వస్తారని చెబుతున్నారు. గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గంలో పందెం కోళ్ల పెంపకం కేంద్రాలు దాదాపు వందకు పైనే ఉన్నాయి. ఒక్కొక్క ఫారంలో 100 నుండి 150 కోళ్లకు శిక్షణ ఇస్తున్నారు. సంక్రాంతి సమీపిస్తుండడంతో నియోజకవర్గంలో ఇప్పటికే ఐదు వేల కోళ్లకుపైనే పందాలకు సిద్ధం చేసినట్లు సమాచారం.

కోడి పందాలు జరగడానికి వీల్లేదు : తేల్చి చెప్పిన హైకోర్టు

అమరావతి : రాష్ట్రంలో కోడి పందాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్‌పిలు తగిన చర్యలు తీసుకో వాలని తీర్పు చెప్పింది. జంతు నిరోధక, జూద నిరోధక చట్టాలను అమలు చేసి తీరాలని తేల్చి చెప్పింది. తమ ఆదేశాలను పట్టించుకోకపోతే, చర్యలు తీసుకోని సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ మేరకు గతంలో ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేసి తీరాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు జరక్కుండా పోలీసులకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కృష్ణా జిల్లాకు చెందిన హనుమ అయ్యప్ప దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని హైకోర్టు విచారణ జరిపింది. కోడి పందేల బరులను ఏర్పాటు దశలోనే అడ్డుకో వాలంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

టీ నీటితో ఛీప్ విక్కర్ కలిపి నకిలీ మద్యం

- **స్క్రాప్ డీలర్ల నుంచి ఖాళీ బాటిళ్లను కొనుగోలు**
- **విదేశీ బ్రాండ్ విస్కీగ విక్రయాలు**

టీ మీడియా, జనవరి 14,గుజరాత్ :లోని ఓ నగరంలో నకిలీ మద్యం విక్రయిస్తున్న రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. వారు చౌక మద్యాన్ని ఖరీదైన దిగుమతి చేసుకుని బ్రాండ్ విస్కీగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వారు దానికి నిజమైన నిజమైన బ్రాండెడ్ విస్కీగా కలరింగ్ ఇవ్వడానికి ఉడికించిన టీ నీటిని కలుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు.విదేశీ మద్యంగా ప్రజలను మోసం చేస్తూ, నకిలీ మద్యం వాస్తవానికి చౌక మద్యంతో కలిపిన టీ. ఈ విషయాన్ని వడోదరకు చెందిన సాయాజీగంజ్ పోలీసులు వెల్లడించారు. కళ్యాణ్ నగర్ ప్రాంతంలోని ఓ ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ మద్యం విక్రయిస్తున్న రాకెట్‌ను ఛేదించారు. కుటుంబం మొత్తం ఈ దందాతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కొంతమంది కుటుంబసభ్యులను అరెస్టు చేయగా, మరికొందరు పరారీలో ఉన్నారు.నకిలీ మద్యం వ్యాపారం కుటుంబ వ్యాపారంగా విజృంభిస్తోంది. అందులో పాల్గొన్న ఒక మహిళతో సహా ముగ్గురిని అరెస్టు చేశారు. వారిని సయీద్ షేక్, షకీల్, రుక్సర్‌లుగా గుర్తించారు. రుఖ్సరస్ సయీద్ కోడలు, ఆమె సయీద్ కుమారుడు సాజిద్‌ను వివాహం చేసుకుంది. అతను అతని సోదరుడు సోహిల్‌తో కలిసి పరారీలో ఉన్నాడు. షకీల్ కూడా సయీద్ కుమారుడేనని సమాచారం. ఇప్పటి వరకు పట్టుబడిన మద్యం విలువ రూ.17,734. అరెస్టు చేసిన వారందరినీ విచారణ నిమిత్తం జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.వీరు ఒక మద్యం బాటిల్‌తో మూడు సీసాలు ఖరీదైన విస్కీని తయారు చేసేవారు.ఈ నిందితులు టీని నీళ్లలో మరిగించి ఆ తర్వాత చీప్ లిక్కర్‌లో కలిపేవారు. ఒక చౌక మద్యం బాటిల్‌తో మూడు ఖరీదైన విస్కీలను తయారు చేసినట్లు సజాజిగంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్‌జి జడేజా తెలిపారు. విస్కీలా కనిపించేలా ఉడకబెట్టిన టీ నీళ్లలో కలిపారు. ఈ దాడిలో పోలీసులు ఆ ఇంటి నుంచి చౌకగా దొరికిన విస్కీ, విదేశీ బ్రాండ్ విస్కీ, ఇండియన్ బ్రాండ్ విస్కీలను కూడా గుర్తించారు. నిందితులు స్క్రాప్ డీలర్ల నుంచి ఖాళీ బాటిళ్లను కొనుగోలు చేసి వాటిని రీఫిల్ చేసి విక్రయించేవారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

అమెరికాలో మరణించిన విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : అమెరికాలో మరణించిన విద్యార్థి గట్టు.దినేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .గట్టు.వెంకన్న లావణ్య దంపతుల ఏకైక కుమారుడు గట్టు.దినేష్ ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్లారు.వెళ్లిన 15 రోజుల వ్యవధిలోనే అనుమానస్పదంగా మరణించినట్లు సమాచారం వచ్చింది.ఈ విషయము తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గట్టు.వెంకన్న ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఎదిగి వచ్చిన కొడుకును కోల్పోవడం చాలా దురదృష్టం అని అన్నారు. ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం కోల్పోవద్దు అని పార్థివదేహాన్ని రప్పించడానికి కేటిఆర్ ద్వారా ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రావుల పరామర్శ గట్టు.వెంకన్నని రావుల చంద్రశేఖరరెడ్డి ఫోన్ ద్వారా పరమార్శించారు. నాకు అత్యంత సన్నిహిత కుటుంబములో విషాదం జరగడం దురదృష్టకరం అని అన్నారు.ఆ భగవంతుడు వారికి మనోధైర్యం ఇవ్వాలని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట ఫైర్మెన్ గట్టు యాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ నాయకులు కంచె.రవి,ప్రేమ్ నాథ్ రెడ్డి,చంద్రశేఖర్, కృష్ణ ,జాత్రూ, చిట్యాల.రాము, అనపటి రాము, మంద.రాము, ఉన్నారు.ప్రముఖ వైద్యులు డాక్టర్. చల్మారెడ్డి ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వారిని కలసి పరామర్శించి పేద ప్రజలకు సేవ చేయుటకు మీరు ఆయురారోగ్యాలతో వుండాలని అన్నారు. మెట్టుపల్లి గ్రామానికి చెందిన రంగం.రాములు మరణించారు. వారి తల్లి రంగం.సాయమ్మ మాజీ కౌన్సిలర్ ని కలసి పరామర్శించారు. నిరంజన్ రెడ్డి వెంట కంచె.రవి, చెన్నరాములూ, బీరయ్య, నందిమల్ల కిరణ్ ఉన్నారు.

భోగి మంటలో ఎస్మా చట్టం జీవో నెంబర్ 2 ను తగలబెడుతున్న అంగన్వాడి కార్మికులు

టీ మీడియా, జనవరి 14, చింతూరు : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని 33వ రోజు సమ్మెను అంగన్వాడీ యూనియన్ అధ్యక్షులు సవలం వెంకటరమణ ప్రారంభించారు.ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ అధ్యక్షులు సవలం వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని దాదాపు 33 రోజుల నుండి జమ్మి చేస్తున్న కూడా పండగపూటలు కూడా టెంట్లు కింది అంగన్వాడి కార్మికులు పండగలు జరుపుకుంటా దుర్మార్గమైన పరిస్థితి రాష్ట్రప్రభుత్వం వల్ల మేము ఈ పండగలు అన్ని టెంట్లు కింద జరుపుకుంటున్నామని అన్నారు. పండగపూట సరదాగా ఇంట్లో గడిపే పూటలన్నీ కూడా మా సమస్యలు పరిష్కారం చేయాలని టెంట్లు కింద దాదాపు 33 రోజుల నుండి సమ్మె చేస్తున్న అయినా కూడా ఈ ప్రభుత్వానికి మా అంగన్వాడీ కార్మికుల సమస్యలు కనబడడం లేదా అని అన్నారు. మా సమస్యలు పరిష్కారం చేయకపోతే మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కోశాధికారి కామేశ్వరి. అంగన్వాడి యూనియన్ సభ్యులు జయ. కనకదుర్గ. స్వరూప. భద్రమ్మ. చిట్టమ్మ. చుక్కమ్మ. సత్యవతి. విజయకుమారి. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నా స్వామి రంగా చిత్రం రిలీజ్

టీ మీడియా,జనవరి 14, గోదావరిఖని : వరస సంక్రాంతి చిత్రాల విజయాలుతో కింగ్ అక్కినేని నాగార్జున దూసుకెళ్తున్న ఘనంగా నా స్వామి రంగా చిత్రం గోదావరిఖని పట్టణంలో ఊర్వశి థియేటర్‌లో అక్కినేని నాగార్జున నటించిన నా స్వామి రంగా చిత్రం నాగార్జున అభిమాన సంఘాల రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ ఆదివారం ఊర్వశి థియేటర్ లో ప్రారంభం చేయడం జరిగింది.సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ... అక్కినేని నాగార్జున సంక్రాంతి పండుగలో అందరూ కుటుంబంతో కలిసి చూసే విధంగా పల్లెటూరు వాతావరణం లో నా సామి రంగా చిత్రం తెరకెక్కించారు అని కచ్చితంగా ఈ పండగ సెలవుల్లో అందరూ సినిమాని ఎంజాయ్ చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున అభిమాన సంఘాల నాయకులు సతీష్, సంపత్,శంకర్ తిరుపతి, సారయ్య, సదానందం,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి

- జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : గాంధీభవన్లో సిడి డెవలపర్ నిర్మాణ్ సంస్థ చంద్రకాంత్ దినేష్ సమస్త నూతన క్యాలెండర్ ని నాయకులు మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిచడం జరిగింది.

టి మీడియా ప్రకటన

ప్రెస్ క్లబ్ లలో జరిగిన ప్రెస్ మీట్ వార్తలు, వాణిజ్య పర మైన వార్తలు, ప్రెస్ నోట్లు కు టి మీడియా డైలీ (డిజిటల్)లో రావాలి అంటే సర్వీస్ ఛార్జ్ వార్త లోని అంశం బట్టీ చెల్లించాలి. ప్రతీ చెల్లింపుకు జి ఎస్ టి ఐ ఇన్ బిల్లు ఇవ్వటం జరుగుతుంది. మాకు కార్యాలయం అద్దె, కరెంట్, సిబ్బంది సేవలు, మా వాహనంలో ఇందనం లాంటివి ఏవి మాకు ఉచితం కాదు. కావునా సహకరించగలరు.

నోట్ : వార్త ప్రచురణ, నిరాకరణ, సవరణలు విషయంలో యాజమాన్యం ది తుది నిర్ణయం.

వివరాలకు : 8919710365, 8500515365 కీ కాల్ చేయండి

ఇట్లు

టి మీడియా, కుటుంబం

భోగి మంటల్లో ఎస్మా, షోకాజ్ నోటీసులు

- సిఎం, మంత్రి, సజ్జల పోస్టర్లు దగ్ధం
- వినూత్న రీతిలో అంగన్‌వాడీల నిరసన
- 34వ రోజూ అంగన్వాడీల నిరవధిక సమ్మె

టీ మీడియా, జనవరి 14,విలేకరులు:

నంద్యాల జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె 34వ రోజు ఆదివారం కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీలు వినూత్నరీతిలో భోగి మంటల్లో ఎస్మా జీవో 2 కాపీలను, షోకాజ్ నోటీస్‌లను దగ్ధం చేసి నిరసన తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ పోస్టర్లను బోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. 'ఇవి బోగి మంటలు కాదు.. మా ఆకలి కేకల మంటలు.. పండుగ రోజు కూడా మమ్మల్ని రోడ్లపై కూర్చోబెట్టిన ఘనుడు సిఎం జగన్ మోహన్ రెడ్డి.. మా జీతాలు పెంచమంటే ప్రభుత్వం, మంత్రులు, సలహాదారులు ఆర్థిక సమస్యలని చెబుతున్నారు. మరి సజ్జలకెందుకు నెలకు లక్షల రూపాయలు ఇస్తున్నారు..? సజ్జల ప్రభుత్వానికి ఉచిత సేవలు చేయొచ్చు కదా..? ప్రభుత్వ సలహాదారు పదవి నుండి సజ్జలను తక్షణమే తప్పించి నేరుగా సిఎం జగన్ మోహన్ రెడ్డి చర్చలు జరపాలి' అని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు డిమాండ్ చేశారు.

నంద్యాల కలెక్టరేట్ : అంగన్‌వాడీల నిరవధిక సమ్మె 34వ రోజు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద దీక్షా శిబిరం వద్ద భోగి మంటలు వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఎస్మా జీవో ప్రతులను, షోకాజ్ నోటీసుల ప్రతులను, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ పోస్టర్లను బోగి మంటల్లో వేసి కాల్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు, పట్టణ అధ్యక్షులు డి.లక్ష్మణ్, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.నిర్మలమ్మ, ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణిలు మాట్లాడుతూ ఎస్మాలకు, షోకాజ్ నోటీసులకు భయపడేది లేదని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదుర్కొంటామని, సజ్జల తాటాకు చప్పళ్లకు బెదిరేవారు ఎవరూ లేరన్నారు. అనంతరం దీక్షా శిబిరంలోనే అంగన్వాడీ కేంద్రాల్లోని ఫ్రీ స్కూల్ పిల్లలకు బోగి పళ్లు పోసి బోగి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న, రాధాకృష్ణవేణి, వరలక్ష్మి, నాగేశ్వరి, ఆయాలు నాగమ్మ, హరిత, మదార్ బీ, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఆత్మకూరు : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు 34వ రోజు సమ్మెలో భాగంగా భోగి మంటల్లో ఎస్మా జీవోను దగ్ధం చేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, కోశాధికారి లక్ష్మీదేవిలు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్, నాయకులు సురేంద్ర, అంగన్వాడీలు ప్రమీలమ్మ, లక్ష్మీదేవి, ప్రియాంక, వెంకటలక్ష్మి, రవణమ్మ, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జీవో 2 ప్రతులు దగ్ధం : ఎస్మా జీవో 2ను రెండు రద్దు చేయాలంటూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భోగి మంటల్లో జీవో కాపీలను దగ్ధం చేసి అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు రోడ్డుపైనే సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నారంటే ప్రభుత్వానికి వారిపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. సిపిఎఓం పట్టణ నాయకులు రామ్ నాయక్, నాగేశ్వరరావు, సురేంద్ర, దినేష్, ఐద్వా నాయకురాలు దాసమ్మ, స్వర్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్‌తో పాటు కాలనీ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. పాములపాడు : షోకాజ్ నోటీసులను భోగిమంటల్లో అంగన్వాడీలు దగ్ధం చేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, రమణమ్మ బారు, నాగ మద్దమ్మ, నాగమణి, శ్రీలత, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. అంగన్వాడీల సమ్మెకు విలేజ్ బుక్ కీపర్స్ (వివోఏ)ల సంఘం పూర్తి మద్దతు తెలిపింది. సంఘం గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య, కార్యదర్శి తిక్క స్వామి, అధ్యక్షులు నాగప్ప, సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు వెంకటేశ్వరరావు, రంగస్వామి, బాల యేసు, సురేష్, చెన్నయ్య, రజక సంఘం మండల కార్యదర్శి రామకకృష్ణ తదితరులు మద్దతు తెలిపారు. రుద్రవరం : తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు షోకాజ్ నోటీసులను భోగి మంటల్లో వేసి, భోగి మంట చుట్టూ నృత్యం చేస్తూ నిరసనను తెలిపారు. నందికొట్కూరు టౌన్ : పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు ఎస్మా జీవో 2 కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరావు జిల్లా నాయకులు పి.పకీర్ సాహెబ్, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఆంజనేయులు, నాగన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకురాలు మదర్ బి మాట్లాడారు. యూనియన్ నాయకులు ఉమాదేవి, లక్ష్మీదేవి, హరిత, కీర్తి, రజియా, నాగమ్మ, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శాంత, లలితమ్మ, గొర్రెల మేకల సంఘం జిల్లా నాయకులు ఎస్.రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. కొత్తపల్లి : కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు భోగి మంటల్లో ఎస్మా జీవోను దగ్ధం చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఈ.హరిత, నాగమణి, రమణమ్మ, శ్రీదేవి, నాగమణి, ప్రభావతి, పద్మావతి, సుభాషిని, వసంత, శ్రావణి, పార్వతి, సుగుణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. పగిడ్యాల : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడిలు ఎస్మా కాపీలను భోగిమంటల్లో వేసి దగ్గం చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, అంగన్వాడీలు సాజిదాబి, వరలక్ష్మి, రాములమ్మ, పద్మావతి, ప్రభావతమ్మ, భాస్కరమణి, నారాయణమ్మ పాల్గొన్నారు. చాగలమర్రి : స్థానిక కేరళ ఆసుపత్రి ఎదురుగా అంబేద్కర్ సర్కిల్లో నాయకులు పద్మావతి, నాగమణి, వసంత, వై పద్మావతి, సంజమ్మ, చంద్రకళ, వహీదా, హసీనా, ఇందుమతిల ఆధ్వర్యంలో ఎస్మా జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు భాష, ముల్లా గఫార్ ముల్లా ఆజీమ్, హనీఫ్, గుత్తి నరసింహులు, షరీఫ్, అబ్దుల్లా, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మాబుచాన్, రెహనా, గురమ్మ, నసీమన్, జ్యోతి, ఆస్థానమ్మ పాల్గొన్నారు. మహానంది : మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు షోకాజ్ నోటీసులను భోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు. దీక్షా శిబిరం వద్ద అంగన్వాడిలు సంక్రాంతి వేడుకలు నిర్వహించి, సమస్యలను గొబ్బి పాటల రూపంలో పాడుతూ నిరసన తెలిపారు. అంగన్వాడీలు చండీ దేవి, సావిత్రి, నారాయణమ్మ, జ్యోతి ఉషారాణి, ఖైరున్, గౌరీ, మహేశ్వరి, పుష్పకళ, తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటలు వెయ్యటమన్నేది మన సంప్రదాయం

- అధ్యక్షులు సాహితీ కళా వేదిక పలుస శంకర్ గౌడ్

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో :

భోగి మంటలు వెయ్యటమన్నేది మనకి అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఇంట్లో ఉన్న పాత సామాన్లను,అక్కర్లేని చెక్కముక్కలను అన్నింటినీ ఆ మంటల్లో వేస్తారు. అంటే అక్కర్లేని చెత్తను వదిలించుకుని కొత్తదనాన్ని కోరుకోవాలి. అలాగై మనకు బాధ కలిగించే అక్కర్లేని ఆలోచనలను, రాగద్వేషాది దుర్గుణాలను, కోపతాపాలను అగ్నిలో దగ్ధం చెయ్యాలి. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనేపదం వచ్చింది భోగంఅంటే సుఖం. బ్రతుకంటే భోగం ఒకటే కాదు త్యాగం కూడా బ్రతకంటే స్వార్థం ఒకటే కాదు నిస్వార్థం కూడా మానవత్వానికి మచ్చ తెచ్చే స్వార్థం ఎప్పటికీ ప్రశాంతతనివ్వదు. కారుణ్యం, దయ, పరోపకారభావన, త్యాగం ఇవేమనిషికి నిజమైనఆభరణాలు. మనలోని చెడును, దురలవాట్లను, చెడు సావాసాలను భోగి మంటల్లో వేసేయండి. జీవితంలో కొత్త వెలుగును ఆహ్వానించండి అని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, జనవరి 14, మంథని :

మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మా తల్లి బోనాల సందర్భంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మాచిడి రాము,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ పాల్గొని పెద్దమ్మా తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన ఓదెలు, కన్నెబోయిన కుమారస్వామి, భాస్కర్ల శంకరయ్య, తదితరులు ఉన్నారు.

బహుమతులు అందజేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

టీ మీడియా, జనవరి 14, పెద్దపల్లి

: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గొల్లపల్లి (యాదవ నగర్) లో మరియు సుల్తానాబాద్ మండలం, రేగడిమద్దికుంట (అల్లీపూర్) గ్రామంలో సంక్రాతి పండగను పురస్కరించుకొని భోగి వేడుకల్లో భాగంగా ముగ్గుల పోటీలు మరియు క్రికెట్ పోటిల్లో విజేతలుగా నిలిచిన వారికీ పెద్దపెల్లి ఎమ్మెల్యే పాల్గొని బహుమతులు అందజేసిన అనంతరం , నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పంటలు బాగా పండాలని, పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని, కోరుకుంటూ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

శ్రీ గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవం

టీ మీడియా, జనవరి 14, పెద్దపల్లి :

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని రామాలయం మరియు శ్రీ. గోదా లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీ. గోదా రంగనాయక కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మరియు ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవం

టీ మీడియా, జనవరి 14, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ సేవ సమితి కమిటీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భోగి పండగ పురస్కరించుకొని గోదాదేవి సమేత రంగనాథ స్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి, అమ్మవార్లను ఆలయ అర్చకులు భార్గవ్ ఆచార్యులు ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఆవరణలో గోదాదేవి రంగనాథుని కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏటా భోగి పండగ రోజు గోదాదేవి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీ గోదారంగా నాయక ధనుర్మాసా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

టీ మీడియా, జనవరి 14, గోదావరిఖని :

అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ ప్రజల ఆహ్వాన మేరకు శ్రీ గోదారంగ నాయక ధనుర్మాస కల్యాణ మహోత్సవంలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్-మనాలి దంపతులు పాల్గొని ఈ ఐదు సంవత్సరాల కాలంలో రామగుండం నియోజకవర్గం ప్రజలకు స్వచ్ఛమైన సేవ అందించడంలో శ్రీ గోరంద నాయక ఆశీస్సులు ఉండాలని అలాగే ప్రజలంతా సుఖ సంతోషాలు ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరంగ్రామ ప్రజలు ఎమ్మెల్యే దంపతులను శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న దేవాలయం లో భక్తులకు అందుబాటులో కోనేరు

టి మీడియా, జనవరి 14, ఓదెల :

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం లో ని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లో చైర్మన్ మేకల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలకవర్గం సమావేశం దేవాలయం చేసే అభివృద్ధి పనుల గురించి సమీక్ష లో తీర్మానాలు భక్తులకు స్నానపు గదులు ఏర్పాట్లు, ఆలయ అర్ధ మండపం మరియు మండపం మరమ్మతుల గురించి, ఆలయ ప్రాంగణం లో సులబ్ కాంప్లెక్స్ ఏర్పాట్ల గురించి చర్చ, భక్తులకు అందుబాటులో కి తీసుకువచ్చిన కోనేరు ని పరిశీలించిన ఆలయ పాలక మండలి సభ్యులు,కోనేరు చుట్టూ భక్తుల భద్రత కోసం ఫెంచింగ్ ఏర్పాటు చేశారు,ఆనందం వ్యక్తం చేస్తున్న భక్తులు,పాలకవర్గం సభ్యులు దేవాలయం అభివృద్ధి కృషి చేస్తున్నారని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ సదయ్య, ఆలయ ధర్మకర్తలు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,కనికిరెడ్డి సతీష్, బత్తుల రమేష్, అరెల్లి మొండయ్య,కర్రె కుమారస్వామి,చింతం వెంకటస్వామి,చింతం,మొగిలి,మల్లేష్ గౌడ్, గంప కిషోర్,రౌతు స్వర్ణలత జలపతి,మూడేతుల శ్రీనివాస్,అర్చకులు విరభద్రయ్య, ఆలయ అధికారులు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదా కళ్యాణం

టి మీడియా, జనవరి 14, హుజూర్ నగర్ :

హుజూర్నగర్ లోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం గోదా కళ్యాణం వైభవంగా జరిగింది. ప్రాతః కాల అర్చన భక్తుల గోత్రనామాలు, విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేశారు. మహిళలు తిరుప్పావై సేవాకాలాన్ని శ్రావ్యంగా గానం చేశారు. అనంతరం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామిని, గోదాదేవిని, శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామిని మండపంలో వేంచేశారు. దేవాలయంలో కళ్యాణోత్సవానికి ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేశారు. పూలు మామిడి కొమ్మలతో, అరటి ఆకులతో అందంగా అలంకరించిన మండపం పై వేంచేసి అర్చకులు కళ్యాణ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. పాదప్రక్షాళన, కంకణ ధారణ, యజ్ఞాపవీత ధారణ, గూడ జీలకర్ర స్వామి వారికి అలంకరింపజేశారు. మహా సంకల్పం, చూర్ణిక, లగ్నాష్టకాలను వేద పండితులు పండించారు. మంగళ సూత్రానికి షోడశ ఉపచారాలు జరిపి మాంగల్య ధారణ జరిపించారు. నాదస్వర కీర్తనలు, మంగళహారతులు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. అర్చకులు పూలమాలలతో చేసిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాసచార్యులు, అర్చకులు నరసింహా చార్యులు, భాస్కరాచార్యులు, తరుణా చార్యులు, కృష్ణ మోహన్, వంశీ, భక్తులు కే.వీ.ఎన్ మూర్తి, భక్తులు కోట సూర్యప్రకాష్ రావు, గుండా రమేష్ ,నందయ్య, అశోక్, భిక్షం మహిళలు భారతమ్మ, వంకాయల పద్మ, స్వాతి, ప్రసూన, కృష్ణప్రియ, విమల మొదలవారు పాల్గొన్నారు.

పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

- క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేసిన డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో :

సంక్రాంతి పండుగ సందర్భంగా వనపర్తి మండలం అంజనగిరి గ్రామం యువకుల కోరిక మేరకు గ్రామములో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో బాగంగా క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందించిన మన మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ డిసిప్లినరీ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ వనపర్తి జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు రోహిత్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.

రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం

- నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- సీపీ రామగుండం

టీ మీడియా, జనవరి 14, గోదావరిఖని :

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్.(డిఐజి) ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజను ఉపయోగించే గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు,సాధారణ ప్రజలు ప్రమాదానికి గురవుతారు.అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి.ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించం అని సీపీ తెలిపారు.చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది.పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా,కొనుగోలు చేసినా నేరమే.చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు,రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు.

నోటీసులను భోగి మంటల్లో కాల్చిన అంగన్వాడీల నిరసన

టీ మీడియా, జనవరి 14, మహానంది:

మహానందిలోని తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మె ఆదివారం 34వ రోజుకు చేరింది. అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులను భోగి మంటల్లో కాల్చి నిరసన తెలిపారు.దీక్షా శిబిరం వద్ద సంక్రాంతి వేడుకలు నిర్వహించి, తమ సమస్యలను గొబ్బి పాటల రూపంలో పాడుతూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...34 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోకుండా ఎస్మా ప్రయోగంతో భయపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకూ నిరసన కొనసాగిస్తామని, అంగన్వాడీలు ఇన్నాళ్లుగా తమ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు వెనక్కు తగ్గేదేలేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చండీ దేవి,సావిత్రి,జ్యోతి ఉషారాణి, నారాయణమ్మ,ఖైరున్, గౌరి,మహేశ్వరి, పుష్పకళ, తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

మొదటి బహుమతి గెలుపొందిన సీనియర్స్ వెంకీ టీమ్

టీ మీడియా, జనవరి 14, ముదిగొండ

సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామపెద్దల సహకారంతో యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మొదట టాస్ గెలిచిన జూనియర్స్ టీమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నారు. బ్యాటింగ్‌కు దిగిన సీనియర్స్ వెంకీ టీమ్ నిర్ణీత 8 ఒవర్లలో 5 వికేట్లు కోల్పోయి 54 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన జూనియన్స్ టీమ్ 6 వికేట్లు నష్టానికి 39 పరుగులకు చేసి ఓటమిపాలైంది. సీనియర్స్ టీమ్‌లో 30 పరుగులతో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఊటుకూరి రాజా బెస్ట్ బ్యాట్స్‌మ్యాన్ అవార్డు గెలుపొందాడు. బంక వినయ్ కుమార్ 3 ఒవర్లకు గాను 10 రన్స్ ఇచ్చి 4 వికేట్లు తీసి బెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. కాగా నేడు సోమవారం మహిళలకు ముగ్గులపోటీ, కబడ్డీ, తాడుగుంజుడు, పురుషులకు వాలీబాల్, కబడ్డీ అనంతరం సాయంత్రం బహుమతుల ప్రధానోత్సవం, ఆట, పాటలతో ప్రోగ్రం నిర్వహించనున్నట్టు యూత్ సభ్యులు తెలిపారు.

విద్యార్థి మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

- మృతదేహం తెప్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణం 13వ వార్డు నివాసులైన గట్టు ఎంకన్న కుమారుడు డిసెంబర్ 28వ తేదీన ఉన్నత చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ కి వెళ్ళాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి భోజనం చేసి పడుకున్న విద్యార్థి పడుకున్నట్లుగానే మృతి చెందాడు.విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు. మృతదేహాన్ని తీసుకురావటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడారు. అందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సైతం విద్యార్థి దినేష్ 23 మృదేహాన్ని సొంత గ్రామం చేర్చేందుకు కావలసిన ఏర్పాట్లను అత్యవసరంగా చేయిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.విద్యార్థి మృతదేహం ఇంటికి చేరేంతవరకు తను ప్రత్యేక చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే మేఘారెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు.

అయోధ్య బాల రాముని అక్షింతలు పంపిణీ

టీ మీడియా, జనవరి 14, పెద్దపల్లి :

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో అయోధ్య బాల రాముని అక్షింతలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ..హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామ మందిరం అయోధ్యలో నిర్మించడం జరిగింది. అని 22-1-2024 వ రోజున శ్రీ బాలరాముని నూతన విగ్రహో ప్రాణ ప్రతిష్ట చేయడం జరుగుతుందని అయోధ్య రామ మందిరంలో పూజ చేసిన అక్షింతలు,ఫోటో మరియు ఆహ్వాన పత్రికలను ఉదయం పేరిగిద్ద హనుమాన్ గుడి నుండి మంగళ హారతులతో ఊరేగింపుగా అక్షింతలు, ఫోటో మరియు ఆహ్వాన పత్రికలను ఎనిమిదో వార్డులో లో గడప గడపకు అక్షింతలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు పతంగులు పంపిణీ

- బీఆర్ఎస్ యువజన నాయకులు వజ్రాల రమేష్

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో :
వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్ట పైన ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు 50 పతంగులు పంపిణీ చేసిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ . ఈ కార్యక్రమంలో అఖిల, కృష్ణవేణి,ఆరాధ్య, అవిక రాధిక, పుష్ప, లలిత, సూర్య, యువరాజ్, పృధ్విసాగర్, మా ఇన్ బేగం, తేజ కుమార్, జశ్వంత్, లవ్ కుమార్, చందు,భవాని, గాయత్రి, రాధా, రిద్వాన,లక్ష్మి ,కే లక్ష్మి, రఘు. సుభాష్, బ్రహ్మం, మన్యం, నరేష్, ఏ రమేష్ కుమార్, కే కురుమూర్తి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

టీఏపీ వేటా ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు

టీ మీడియా, జనవరి 14, పెద్దపల్లి :
తెలంగాణ ఆర్ట్ వర్క్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్(టీఏపీవేటా) ఆధ్వర్యంలో అయోధ్య రాముడు పై చిత్రలేఖ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాడూరి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 న అయోధ్యలోని రామ మందిరంలో రాముల వారి విగ్రహ ప్రతిష్టపణను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు ఈ చిత్రలేఖ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు జూనియర్స్ విభాగం, 6 తరగతి నుంచి పదవ తరగతి వరకు సీనియర్స్ విభాగాలలో పోటీలు ఉంటాయని చెప్పారు. నీ చిత్రలేఖన పోటీలలో మూడు అంశాలు ఉంటాయని తెలిపారు. 1) రాముడు సుందరమైన చిత్రం, 2)సీత రామ లక్ష్మణ సమేత హనుమాన్ చిత్రం,3) ప్రతిష్టించబోయే శ్రీరాములవారి పాదుకల చిత్రం వీటిలో ఏదైనా ఒక అంశాన్ని పోస్ట్ కార్డు పై గాని, ఏ-4 సైజు పేపర్లో గాని రంగులతో చిత్రం వేసి, చిత్రాలను ఈనెల 20 లోగా టీఏపీవేటా ఉమ్మడి జిల్లా కార్యాలయం, ఇంటి నెంబర్ 2-7-146,కళాభారతి ఎదురుగా, బస్టాండ్ పక్కన, కరీంనగర్, 505001.అనే చిరునామాకు పంపించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 98493 02904 నెంబర్లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా భోగి మంటలు

- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు
- మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : వెంగళరావు కాలనీ జంగిడిపురంలో ఆదివారం ఘనంగా భోగి మంటలు వేసిన కాలనీల ప్రజలు. ఈ సందర్భంగా అ వార్డు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భోగిమంటలతో సంక్రాంతి పండగను ఆహ్వానిస్తూ వనపర్తి ప్రజలు సిరిసంపదలతో, సకల సంతోషాలతో ఉండాలని ఆశిస్తూ రాబోవు ముందు కాలంలో అందరూ సంతోషంగా ఉండాలని నిర్వాహకులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోవు కాలంలో ఈ రెండు కాలనీల అభివృద్ధి కొరకు నా కృషి ఉంటుందని నన్ను గెలిపించి కౌన్సిలర్ చేసిన ఈ కాలనీలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రావు కాలనీ యువత పెద్దలు మురళీకృష్ణ, సంతోష్, శివకుమార్, ఉమాపతి గౌడ్, సాయి నగర్ కాలనీ శివ, గోపాల్, సదానంద గౌడ్, బాలస్వామి, సుగుణ బ్రహ్మచారి, శివకుమార్, రాములు, అలాగే జంగిడిపురం కాలనీ నుండి కురుమన్న, మద్దిలేటి, మధుసూదన్, వినోద్, జగపతిరావు, తిరుపతయ్య, బాలస్వామి, వెంకటేష్, రామకృష్ణ, రామిరెడ్డి, రఘునాథ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, ఉదయ్, కృష్ణయ్య, భాస్కర్, మహిళలు పాల్గొన్నారు.

భోగి సంబరాల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 14, పెద్దపల్లి : పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లో సంక్రాతి పండగను పురస్కరించుకొని, తెల్లవారి జామున భోగి పండగ వేడుకల్లో పాల్గొని భోగి మంటలను వెలిగించి భోగి సంబరాలను ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్లో గత 13 సంవత్సరాల నుండి భోగి పండగ వేడుకలను హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలు చిన్నారుల కోలాటాల మధ్యలో అంగరంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషం అలాగే సంక్రాంతి పండుగ అంటే సిరులు తెచ్చే పండుగ అని, గాంధీ నగర్ ఆదర్శ యూత్, వార్డ్ కౌన్సిలర్ అరుణ బాబురావు ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ సంక్రాంతి పండుగ ఇంటిల్లిపాదికి ఆనందాన్నిచ్చే పండుగ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతు కుటుంబాల్లో అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగ అని, భోగ బాగ్యాలు తెచ్చే పండుగ భోగి పండుగ అని ప్రజలంతా సుఖసంతోషాలతో భోగి మంటలు వేసుకుంటారని అన్నారు. పాత వస్తులు అన్ని అగ్నికి ఆహుతిచేసి జీవితాలలో సుఖసంతోషాలు ఉండాలని భోగి మంటలు వేసుకుంటారు. చిన్నపిల్లలు అందరికి ఇంద్రధనస్సుల రంగవల్లులు వేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు,యూత్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సన్యాసిగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని

- డబ్బు, గిబ్బు ఏవీ వద్దంటూ..
- కోర్కెల చట్రం నుంచి బయటకు

టీ మీడియా, జనవరి 14,ఆదిలాబాద్ :
ప్రాపంచిక సుఖాలను త్యజించి.. అహింసా బోధనే లక్ష్యంగా.. అదే మోక్ష మార్గమని భావించింది ఓ 29 ఏళ్ల యువతి. ఈ క్రమంలోనే కోర్కెల చట్రం నుంచి బయటపడి సన్యాసినిగా మారాలని నిర్ణయించుకుంది ఆ యువతి. తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల అనుమతితో సన్యాసి దీక్షను స్వీకరించింది. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిపారు కుటుంబ సభ్యులు. జీవితంలో అన్ని కోరికలు, అనుబంధాలు త్యజించి%శా% సన్యాసినిగా ఉండేందుకు నిర్ణయించుకున్నట్లు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు ఆ యువతి తెలిపింది. ఏటా ఇలా సన్యాసులుగా మారుతున్న యువత సంఖ్య ఘననీయంగా పెరుగుతుందని.. డబ్బు, హోదా , ఉన్నతమైన ఉద్యోగం, ఆస్తిపాస్తులు వదిలి సన్యాస దీక్ష వైపు అడుగులు వేస్తున్న యువత సంఖ్య రెట్టింపవుతోందని జైన మతపెద్దలు చెప్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 29 ఏళ్ల సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ట్వింకల్ కామ్ దార్ సైతం ఈ మార్గాన్నే ఎంచుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కుమార్ పేటలు చెందిన శ్వేతా కామ్ దార్, దివంగత గిరీష్ బాయ్ కామ్ దార్ లకు ఇద్దరు సంతానం. కొడుకు విపుల్ కుమార్ స్థానికంగా ఉంటూ తండ్రి వ్యాపారాన్ని కొనసాగిస్తుండగా%శా% రెండో సంతానమైన కూతురు ట్వింకల్ కామ్ దార్ హైదరాబాద్‌లో బీటెక్ పూర్తి చేసి%శా% అక్కడే ఓ ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీలో

ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే టింకల్‌కు తన జీవితంలో ఏదో లోపించింది. తను నడుస్తున్న మార్గంలో ఆత్మ సంతృప్తి దక్కడం లేదనింపించి. ఈ డబ్బు , ఉద్యోగం, కుటుంబం , ఆస్తి ఇవేమి తనకు సంతోషాన్ని ఇవ్వడం లేదని.. మోక్ష మార్గానికి సన్యాసం ఒక్కటే మార్గమని బలంగా నమ్మింది. కుటుంబ సభ్యులను ఒప్పించి జైన సన్యాసినిగా.. సాదువుగా దీక్షను స్వీకరించింది టింకల్ కామ్ దార్. ఈ మేరకు ఆదిలాబాద్ లోని జైన సమాజం నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి టింకల్ సన్యాస దీక్షకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. అపురూపమైన మనిషి జన్మలో సాధారణ జీవితం కాకుండా%శా% మోక్షం కోసం సన్యాసిగా మారుతున్న ట్వింకల్ కామ్ దార్ కు ఘనమైన వీడ్కోలు పలికారు. పుర వీధుల గుండా యాత్ర చేపట్టి జైన మత ఆచారాల ప్రకారం పండుగల సన్యాస దీక్ష కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్‌తో పాటు జైన మత పెద్దలు.. టింకల్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేలాది మంది జైన మతస్తుల ఆద్వర్యంలో టింకల్ సన్యాస దీక్ష స్వీకార కార్యక్రమ శోభాయాత్ర కనుల పండుగగా సాగింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదులుకుని సన్యాసినిగా మారిన టింకల్‌ను చూసేందుకు పట్టణంలోని ప్రజలు పెద్ద ఎత్తున పోటెత్తారు. జైన సన్యాసం పుచ్చుకున్న యువత ప్రాపంచిక సుఖాలను వదులుకుని.. జివ్వ చాపల్యాన్ని చంపుకుని.. భిక్షతో మాత్రమే కడుపు నింపుకుంటూ.. ప్రాపంచిక సౌఖ్యాలకు దూరంగా ఆధ్యాత్మిక జీవనం సాగించటం ఆనవాయితీ. మరీ ముఖ్యంగా జైన సన్యాసులుగా మారే యువతలో అధికమంది సంపన్న కుటుంబాలకు చెందిన యువతే.. ట్వింకల్ సైతం ఉన్నత కుటుంబం నుండి వచ్చిన అమ్మాయే. మంచి చదువు.. మంచి ఉద్యోగం ఉన్నతమైన ఉద్యోగం ఇవేమి తనకు సంతృప్తిని ఇవ్వడం లేదని.. జీవితం అంటే మోక్ష మార్గమని చెప్తున్నారు ట్వింకల్

అవినీతికి పాల్పడిన వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

- గ్రామ పంచాయితీ, రెవెన్యూలో భారీ అవినీతి
- మేళ్ళ చెరువు లో 2కోట్లకు, మరంపల్లి లో 75 లక్షల పైగా భారీ అవినీతి
- పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందునే ఆర్భాటంగా రామమందిరం ప్రారంభం
- ఉత్తమ్

టి మీడియా, జనవరి 14, మేళ్ళ చెరువు :

అవినీతికి పాల్పడిన వారు ఎవ్వరైనా వారికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మేళ్లచెరువు మండలంలోని శివాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. తథానంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పై విధంగా అన్నారు. ఈ ప్రాంతం నుండి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలవడం ఒక రికార్డు అని, ఎటువంటి అవినీతికి పాల్పడకుండా పాలన చేసినా కాబట్టే నన్ను ఓటమినేది తెలియకుండా గెలిపించారని, అందుకు నేను ఈ ప్రాంత ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, గతంలో పనిచేసిన ఎమ్మెల్యే భారీ అవినీతి, దౌర్జన్యాలకు లకు పాల్పడ్డారని ,గ్రామపంచాయతీ రెవెన్యూ పోలీస్ వ్యవస్థను ధ్రువినియోగం చేశాడని, మేళ్లచెరువు గ్రామపంచాయతీలో సుమారు2 కోట్లకు పైగా భార్య అవినీతి జరిగిందని, అంతేకాకుండా మరంపల్లి గ్రామ పంచాయతీలు 75 లక్షలకు పైగా భార్య అవినీతి జరిగిందని, రెవెన్యూ శాఖలో భారీ బూదందా జరిగిందని, ఎక్కడ గవర్నమెంట్ స్థలం కనపడితే అక్కడ కబ్జా జరిగిందని, పోలీసులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వారిని మానసిక వేదనకు గురి చేశారని, అన్నారు. కనుక గత పాలకులు చేసిన తప్పులను కాంగ్రెస్ కార్యకర్తలు చేయకుండా మంచి పాలన చేయాలని, రేషన్ బియ్యం రీసైకిలింగ్ కోసం రైస్ మిల్లులకు, కోళ్ల దానాలకు రైస్ అక్రమంగా తరలించి వారిని వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, వీలైనంతవరకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తామని, కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గంలో పాడైపోయిన లిస్టులను తక్షణమే రిపేరు చేసి నీటి సరఫరా చేసి రైతులకు అందిస్తామని, గత పాలకులు ఉచిత విద్యుత్ అని చెప్పి సరిగ్గా ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి జరగవని, నాణ్యమైన 24 గంటల విద్యుత్తును రైతులకు సరఫరా చేస్తామని,6 గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడానికి కట్టుబడి ఉందని, పార్లమెంటు ఎన్నికలు ఉన్నందునే ప్రధానమంత్రి మోడీ హడావుడిగా రామ మందిరం ప్రారంభం చేస్తున్నారని, అసంపూర్తిగా నిర్మించిన రామ మందిరం ప్రారంభం చేయడం పార్లమెంట్ ఎన్నికల వస్తుందని హడావిడి చేస్తున్నారని మా కుటుంబం మొత్తం రామ భక్తుల మేనని, త్వరలో అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకుంటానని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టించి నిరుద్యోగులు సమస్యను పరిష్కరిస్తానని, అన్ని చెరువులను సర్వే చేపిస్తానని, తెలియజేశారు.

మోడ్రన్ హరిదాసు..

- అంతరించిపోతున్న హరిదాసులు
- హరిదాసులను భిక్షాటకులుగా కాదు కళాకారులుగా గుర్తించండి

టీ మీడియా, జనవరి 14, అశ్వారావుపేట :

హిందువులు ఎంతో భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండుగలలో అతిపెద్ద పండుగ సంక్రాంతి ఆ సంక్రాంతికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి అందులో ఒకటే మన ఇంటి ముంగిట శ్రీరామ, దేవతామృతుల గానాలతో మనల్ని అలరించే హరిదాసులు! ఈ సంక్రాంతి నెలలోనే ఎక్కువగా మనకు కనిపిస్తారు వీరి వేషధారణ చేతిలో చిరతలు, కాలికి గజ్జెలు, పట్టు దోవతి పంచకట్టు, పట్టు కండువా నడుముకు కట్టి, మెడలో ఒక పూల హారం ధరించి చక్కగా తిలకం దిద్దుకుని మన ఊర్లల్లో మన ఇంటి ముంగిట పండుగలప్పుడు ముఖ్యంగా సంక్రాంతి అప్పుడు వీరు వచ్చి దేవత మూర్తుల గానాలతో ప్రజలను అలరిస్తారు. వీరికి పూర్వం విశేష ప్రాముఖ్యత ఉండేది. హిందువుల నమ్మకం ప్రకారం హరిదాసు అనగా దేవుడితో సమానం. మనం ఇచ్చే దానధర్మాలు అందుకోని ఆయురారోగ్యాలు భోగభాగ్యలతో మీరు మీ కుటుంబాలు వందేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలి అని మనస్ఫూర్తిగా దీవించి వెళతారు. మరల ఏడాదికి కానీ వీరు కనబడరు. కానీ ఇప్పుడున్న ఆధునిక ప్రపంచంలో ఈ హరిదాసు యొక్క ప్రాముఖ్యతను విలువను ఎవరు గుర్తించటం లేదు వీరిని భిక్షాటకులుగా భావించటంతో వీరి తర్వాతి తరం వారు ఈ వృత్తిపై ఆసక్తి చూపటం లేదు. ఎక్కడో గాని వీరు దర్శనమిస్తున్నారు. వారు కూడా వృద్ధులే కావడం యువకులు ఎక్కడా కూడా లేని పరిస్థితి. వీరిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటే కొంతకాలం ఈ వృత్తి మానవ మనుగుడలో ఉంటుంది. మన సాంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ హరిదాసు వృత్తిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది మన పిల్లలకు మన తర్వాతి తరాల వరకు వీరి గొప్పతనాన్ని చాటాలి అంటే మన ఇంటి ముంగిటకు వచ్చినప్పుడు మన వంతుగా మనం వీరిని సహకరిద్దాం సహకారం అందిద్దాం మన సాంప్రదాయాన్ని కాపాడుకుందాం. ఓ హరిదాసు అశ్వరావుపేటలో ద్విచక్ర వాహనంపై గాన కీర్తనలు పాడుతూ ఇంటిలోగిళ్లకు రావడంతో అడుగగా అంతరించిపోతున్న తన కళ ను ఆదరించండి మమ్మల్ని బిక్షాటకులుగా చూడకండి అంటూ తన ఆవేదన ను టీ మీడియా ముందు వ్యక్తపరిచాడు.

చర్చి కి సౌండ్ సిస్టం వితరణ

టీ మీడియా, జనవరి 14, చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రం లో ఉన్న క్రీస్తు సంఘం చర్చికి నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1 వ తేదీ నాడు మైక్ సెట్ ఇప్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్ మాట నిలబెట్టుకొని మై సెటును అందజేశారు. పాస్టర్ యాకోబు అధ్వర్యం లో చర్చి నిర్వాహకులు ఇసాక్, శా%శీ%సన్ లకు మైక్ సెట్ ను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీస్తు సంఘం పట్ల శ్రీనివాస్ యొక్క ప్రేమాభిమానాలు ఎల్లవేళలా ఉండాలని ఏసుక్రీస్తు వారికి ఆయుష్ ఆరోగ్యం కలిగించే విధంగా ఆ దేవుడు వారిపై కరుణ ప్రేమ దయుంచి వారి కి అన్నింటిలో విజయాలను చేకూర్చాలని వేడుకునమని తెలియజేశారు. పెరుమాళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పనియే ప్రత్యక్ష దైవమని ప్రతి ఒక్కరు కష్టించి పని చేస్తే వారి పట్ల భగవంతుని కృప ఎల్లవేళలా ఉంటుందని దేవునిపై నమ్మకంతో పనిచేస్తే, ప్రతి ఒక్కరికి ఆయన ఆశీస్సులతో అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. క్రీస్తు సంఘం చర్చికి తన సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ యాకోబ్, అబ్రహం, ఇసాక్, సంసన్, శేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కానుకగా నిత్యవసర సరుకులను అందచేత

- శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, జనవరి 14, వనపర్తి బ్యూరో : నిరుపేద కుటుంబానికి సంక్రాంతి కానుకగా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించిన శ్రీ గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ .మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన నిరుపేద కుటుంబికురాలు మంగమ్మ కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందించి ఆయన తన మనవత్వాన్ని చాటుకున్నారు. ఈ సహాయాన్ని పట్టణ యువకుల ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరికీ ఈ సందర్భంగా అయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాన్ని సందర్శించిన మంత్రి ఉత్తమ్

టి మీడియా, జనవరి 14, మేళ్ళ చెరువు : మేళ్లచెరువు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయాన్ని నీటిపారుదల , పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం సందర్శించి పూజలు చేశారు. మొదటగా ఆలయ మర్యాదలతో పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పూలాలంకరణ చేశారు. అనంతరం స్వామివారి శేష వస్త్రంతో, పూలమాలతో మంత్రిని సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కొట్టె సైదేశ్వరావు, శెట్టి రామ చందర్ రావు, భాస్కర్ రెడ్డి, గోవింద రెడ్డి, రామకృష్ణ రెడ్డి, దేవాలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, ఆలయ సిబ్బంది కొండా రెడ్డి, నరసింహా రెడ్డి,అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్ శర్మ, భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నారావారిపల్లెలో నందమూరి

-నారా కుటుంబాల సంక్రాంతి సందడి

టీ మీడియా, జనవరి 14,చిత్తూరు: టిడిపి అధినేత నారా చంద్రబాబు స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏటా సంక్రాంతి రోజుల్లో నారా, నందమూరి కుటుంబసభ్యులు ఇక్కడికి చేరుకొని పండుగ చేసుకోవడం ఆనవాయితీ. శనివారమే వారంతా గ్రామానికి చేరుకొని ఇవాళ వేడుకల్లో పాల్గొన్నారు. నందమూరి రామకృష్ణ, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, వారి చిన్న కుమార్తె తేజస్విని, నారా లోకేశ్ తనయుడు దేవాన్ష్, కంఠమనేని శ్రీనివాస్, లోకేశ్వరి తదితరులు భోగి సంబరాల్లో పాల్గొని సందడిగా గడిపారు. వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాల ఉత్తర్వులను నందమూరి రామకృష్ణ, స్థానిక టిడిపి నేతలు భోగి మంటల్లో వేశారు. గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను వసుంధర, తేజస్విని పరిశీలించారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.